క్లుప్తంగా

గుంతపై దిమ్మె ఏర్పాటు



కల్వర్టు మధ్యలో ఏర్పాటు చేసిన సీసీ దిమ్మె

సాక్షి ఎఫెక్ట్..

భైంసాటౌన్: పట్టణంలోని కమల థియేటర్ సమీపంలో భగత్‌సింగ్‌చౌక్ వద్ద కల్వర్టుపై ఏర్పడిన గుంతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సాక్షిలో ఈనెల 21న 'ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా'శీర్షిక న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కల్వర్టు మధ్యలో ఏర్పడిన గుంతపై సిమెంట్ దిమ్మె ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లాకేంద్రంలోని పెన్షనర్ల భవనంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గ్లోబల్ సూపర్ స్పెషాలిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ శిబిరాన్ని పెన్షనర్లు వారి కుటుంబసభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతాయని పేర్కొన్నారు.

దీక్ష అనుమతికి వినతి



నిర్మల్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని 110 ఎకరాల ప్రభుత్వ స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చేపట్టే ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా రిలే నిరాహార దీక్ష అనుమతి కోసం ఎస్పీ, ఏఎస్పీకి వినతిపత్రం ఇచ్చినట్లు ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన సమితి కన్వీనర్ నంది రామయ్య తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలోని సంబంధిత కార్యాలయాల్లో అధికారులను కలిసి విన్నవించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు సాగి లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి కాసవేణి ప్రణయ్, సలహాదారులు సుమిత్, రాజు, రవీందర్ తదితరులు ఉన్నారు.

చెత్తను బయట పడేయొద్దు



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

నిర్మల్‌టౌన్: దుకాణదారులు చెత్తను బయట పడేయకుండా మున్సిపల్ చెత్త వాహనాల్లోనే వేయాలని మున్సిపల్ జవాన్లు పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ ఆదేశాల మేరకు జిల్లాకేంద్రంలోని బస్టాండ్ వద్ద పండ్ల దుకాణదారులకు చెత్తను బయట వేస్తే కలిగే నష్టాలను వివరించారు. బయటి చెత్తను తినడంతో మూగజీవాల ఆరోగ్యానికి ముప్పు ఉందన్నారు. వర్షాకాలంలో చెత్త తడిసి దోమలు వ్యాప్తి చెందుతాయని పేర్కొన్నారు. ఇందులో మున్సిపల్ జవాన్లు శేఖర్, సురేందర్, సిబ్బంది ఉన్నారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు



దొడర్నాలో మాట్లాడుతున్న రైతులు

కుభీర్: మండలకేంద్రంతోపాటు మండలంలోని దొడర్నాలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రైతులు తమ భూసమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అధికారులకు అందించారు. ఆర్‌ఐలు నరేశ్, గంగాధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రెయిన్ కవర్లు పంపిణీ



రెయిన్ కవర్లతో కార్మికులు

లోకేశ్వరం: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్మికులకు రెయిన్ కవర్లను ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ విధుల సమయంలో కార్మికులు వర్షంలో తడవకుండా రెయిన్ కవర్లు ధరించాలన్నారు. నిత్యం వీధులను శుభ్రంగా ఉంచుతూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజేశ్వర్ ఉన్నారు.

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన ర్యాలీ



కడెంలో ర్యాలీ తీస్తున్న పోలీసులు, విద్యార్థులు

భైంసాటౌన్: యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి పోవద్దని భైంసా పట్టణ సీఐ జి.గోపినాథ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసగా మారి ఎందరో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పిల్లల ప్రవ ర్తనపై దృష్టి సారించి సమాజానికి బాసటగా నిలవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రిన్సిపాల్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కరోల్ల బుచ్చన్న మత్తు పదార్థాలకు దూరం ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్లు డా శంకర్, డా సంతోష్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు రాజు, డా ఓంప్రకాశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కడెం: మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం కడెంలో పోలీ సులు, విద్యార్థులు ర్యాలీ తీశారు. గంజాయి, డ్ర గ్స్ అలవాటైతే కలిగే దుష్పరిణాలను ప్రజలకు వి వ రించారు. ఏఎస్సై మాన్‌సింగ్, హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది జక్మల్, విశాల్, రాజేశ్, రమేశ్ తదితరులున్నారు.

భైంసారూరల్: మండలంలోని మహాగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఎస్సై శంకర్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

తానూరు: డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరిస్తూ తానూరులో పోలీసుల ఆధ్వర్యంలో అయా పాఠశాలల విద్యార్థులు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ట్రైయినీ ఎస్సై నవనిత్‌రెడ్డి, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు సాయిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని విజయ హైస్కూల్ టీచర్లు, విద్యార్థులతో కలిసి నిర్మల్‌రూరల్ పోలీసులు మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రూరల్ ఎస్సై లింబాద్రి మత్తు పదార్థాలకు దూరం ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగభూషణం, కానిస్టేబుళ్లు లక్ష్మి ,పరిమళ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని అన్ని పాఠశాలల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు చిత్రలేఖనం, పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. కనువిప్పు అనే అంశంపై షార్ట్‌ఫిలిం ప్రదర్శించారు. కొరిటికల్ హెచ్‌ఎం వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మత్తు' వదిలితేనే జీవితం ఉజ్వలం

నిర్మల్‌ఖిల్లా: మత్తుకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్ అన్నారు. గురువారం కళాశాలలోని స మావేశ హాలులో కళాశాల మాదక ద్రవ్యాల నిరోధక విభాగం, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల విని యోగంతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కళాశాల డ్రగ్స్ నిరోధక విభాగం కోఆర్డినేటర్ కె.శ్రీహరి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త అర్చన, సుభాశ్, బి.ఉమేశ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం 61వ జాతీయ రహదారిపై మానవహారం చేపట్టారు. నిర్మల్‌రూరల్ సీఐ కృష్ణ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం పురుషోత్తం , ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామ బస్టాండ్‌లో మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలను ఎస్సై బిట్లా పెర్సిస్ వివరించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులున్నారు.

సోన్: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులు, పోలీసులు డ్రగ్స్ నిర్మూలనపై ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మత్తు పదార్థాల గురించి తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. అనంతరం విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరం ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. హెడ్ కానిస్టేబుల్ ప్రతాపరెడ్డి, సిబ్బంది విఠల్, రాజ్‌కుమార్, కీర్తన, సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై జి.శ్రీనివాస్, హెచ్‌ఎం అశోక్‌ర్మ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని మున్యాలలో మాదక దవ్యాల నిర్మూలనపై పోలీసులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై సాయికుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాసర: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల నిర్మూలన సమావేశంలో ఎస్సై శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నర్సయ్య, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



భైంసారూరల్ : మహాగాంలో ర్యాలీ



తానూరులో మాట్లాడుతున్న శిక్షణ ఎస్సై నవనీత్



నిర్మల్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో ప్రతిజ్ఞ చేయిస్తున్న రూరల్ ఎస్సై లింబాద్రి



లక్ష్మణచాంద మండలం వడ్యాల్‌లో..



మామడ: కొరిటికల్‌లో డ్రగ్స్ అనర్థాలు వివరిస్తూ గీసిన చిత్రాలను చూపుతున్న విద్యార్థులు



భైంసాలో మాట్లాడుతున్న సీఐ గోపినాథ్



నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ..



బాసరలో మాట్లాడుతున్న ఎస్సై శ్రీనివాస్



సోన్ : ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు

'అసత్యపు ఆరోపణలు మానుకోవాలి'

కడెం: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారని కొందరు చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ అన్నారు. గురువారం కడెం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. మండలంలోని పెద్దబెల్లాల్ పంచాయతీ పరిధి హరిజనవాడలో ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వసూలు చేశారని ఓ పత్రికలో తప్పుడు వార్తలు రాశారన్నారు. ఆరోపణలను నిరూపించాలని సవాలు విసిరారు. తాము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని హరిజనవాడకు చెందిన పలువురు ఇళ్ల లబ్ధిదారులు పేర్కొన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, జిల్లా నాయకుడు సతీశ్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.

భూసమస్యల దరఖాస్తు స్వీకరణకు గడువు పెంచాలి

ఖానాపూర్: భూసమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎంఏ వకీల్ కోరారు. గురువారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ఈనెల 3 నుంచి 20వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూదరఖాస్తులు స్వీకరించిందన్నారు. రైతుల వ్యవసాయ పనులను దృష్టిలో ఉంచుకుని మరికొన్ని రోజులు గడువు పెంచాలని కోరారు.

మతిస్థిమితం లేని మహిళ అప్పగింత

ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన వీధుల్లో మతిస్థిమితం లేక తిరుగుతున్న ఓ మహిళను గురువారం సఖీ కేంద్రానికి అప్పగించారు. ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది ఎస్సై రాహుల్ గైక్వాడ్ సమక్షంలో నిర్మల్ సఖి కేంద్రం నిర్వాహకులకు మహిళను అప్పగించారు. మహిళకు సఖీ కేంద్రం ఆధ్వర్యంలో ఆశ్రయం కల్పించనున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించాలి

ఖానాపూర్: ప్రభుత్వ, పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని బీఆర్‌ఎస్‌వీ నాయకులు కోరారు. గురువారం పట్టణంతోపాటు మండలంలోని పలు ప్రభుత్వ బడులు, హాస్టళ్లను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. సుద్దాల మహిపాల్, అజయ్, రఘు, నరేశ్, రాజు, సాయి, వంశీ తదితరులు ఉన్నారు.

వానొస్తే.. బురదొస్తది

నిర్మల్‌ఖిల్లా: జిల్లాకేంద్రంలోని శాంతినగర్‌కాలనీ వీధుల్లో మురుగుకాల్వలు, అంతర్గత రోడ్లు సరిగా లేకపోవడంతో కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఏటా వర్షాకాలంలో చిరుజల్లులకే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. సరైన నాలా సౌకర్యం లేక వర్షపునీరు రోడ్డుపైనే నిలిచి బురదమయంగా మారుతోంది. మున్సిపల్ అధికారులు మరమ్మతులైనా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



బురదమయంగా రోడ్డు

చిరుజల్లులకే కూలిన నిర్మాణం

- అనుమతుల్లేవంటున్న అధికారులు

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామపంచాయతీ వైకుంఠధామం(శ్మశానవాటిక) వద్ద స్నానాలు చేసే నీటిట్యాంక్ గద్దె చిరుజల్లులకే కూలిన ఘటన గురువారం చోటు చేసుకొంది. గ్రామంలో వైకుంఠధామాన్ని ఈజీఎస్ నిధులతో నిర్మించినప్పటికీ స్నానాలు చేసే ట్యాంకుల వద్ద పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. ఇక్కడ స్నానాలు చేసేందుకు ప్రజలు ఇబ్బంది పడేవారు. దీంతో స్థానిక నాయకులు వైకుంఠధామం పరిసరాల్లో మూడు నెలల కిందట మళ్లీ కొత్త గద్దెను నిర్మించి దానిపై 1500 లీటర్ల సామర్థ్యం కల్గిన రెండు ట్యాంకులను ఏర్పాటు చేసి నల్లాలు బిగించారు. కానీ బుధవారం అర్ధరాత్రి కురిసిన చిరుజల్లులకు ఈ గద్దె కూలి.. ట్యాంకులు కిందపడిపోయాయి. నాసిరకంగా పనులు చేపట్టడంతోనే గద్దె కూలిపోయిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ సాయివర్ధన్‌ను 'సాక్షి'వివరణ కోరగా ఈ నిర్మాణానికి అనుమతుల్లేవని.. నిధులు కూడా కేటాయించలేదని తెలిపారు.



శ్మశానవాటికలో కూలిన గద్దె, పడిన ట్యాంకులు

వరద వెళ్లే దారేది?

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఇంగ్లిష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణ చిన్నపాటి వర్షానికే నిండిపోతుంది. మూతపడ్డ పాఠశాలను గతేడాది కాలనీవాసులు, ఎమ్మెల్యే చొరవతో పునఃప్రారంభించారు. ఆవరణలోని నీరు బయటకు వెళ్లేందుకు సరైన మార్గం లేదు. నిల్వనీటితో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. ఈ విషయమై ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ ఫహీం సుల్తానా ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో సైతం విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. అధికారులు స్పందించి ఆవరణలోని నీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు

జూలై 9న సార్వత్రిక సమ్మె



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్

నిర్మల్‌చైన్‌గేట్: కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్తంగా తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ కోరారు. టీఎన్జీవో సంఘ భవనంలో ఆశ వర్కర్ జిల్లా కమిటీ సమావేశం బి.సుజాత అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సురేశ్ హాజరై మాట్లాడారు. కేంద్రం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తోందని తెలిపారు. కార్మికులకు హక్కులు లేకుండా చేసి బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలన్నిటినీ ప్రైవేటుకు అప్పగించి కార్పొరేట్, పెట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు పి.గంగమణి, ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత, ఉపాధ్యక్షులు చంద్రకళ, విజయ, సరిత, ఇంద్రమాల, సహాయ కార్యదర్శులు లక్ష్మి, పద్మ, రాధ, నంద, శ్యామల, కవిత పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

భైంసారూరల్: భైంసా పట్టణానికి చెందిన మహ్మద్ జాఫర్ హైమద్, కుంటాల మండలం అంబకంటి గ్రామానికి చెందిన ఏనుకొండ పద్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దేగాం గ్రామంలోని తన నివాసం మహ్మద్ జాఫర్ కుటుంబానికి రూ.రెండు లక్షల ఎల్‌ఓసీ, పద్మ కుటుంబానికి రూ.2.50లక్షల ఎల్‌ఓసీ కాపీ అందించారు. కార్యక్రమంలో ప్రవీణ్, గజ్జారాం, నర్సయ్య తదితరులు ఉన్నారు.

సారూ.. మా ఊరికి బస్సు నడిపించరూ

- కాలినడకన పాఠశాలకు వెళ్తూ ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

ఖానాపూర్: తమ గ్రామానికి రోడ్డు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సు లేకపోవడంతో మండలంలోని కొలాంగూడ 10 మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తమ గ్రామం నుంచి మూడు కిలోమీటర్లు కాలినడకన వచ్చి ఎర్వచింతల్‌లో బస్సు ఎక్కి ఏడు కిలోమీటర్ల దూరంలోని బీర్నంది జెడ్పీహెచ్‌ఎస్‌కు చేరుకుంటున్నారు. అధికారులు స్పందించి తమ గ్రామానికి బస్సు నడిపించాలని వేడుకుంటున్నారు.

ఇంటికి వెళ్లేటప్పుడు 30 మందికి అవస్థలు..

ఇదిలా ఉంటే బీర్నంది జెడ్పీహెచ్‌ఎస్‌కు వచ్చే ఎర్వచింతల్, రంగపేట, కోలాంగూడ గ్రామాల విద్యార్థులకు తిరుగు ప్రయాణంలో ఖానాపూర్ నుంచి బీర్నంది మీదుగా ఎర్వచింతల్ వెళ్లే బస్సు సాయంత్రం 4.30 గంటలకు రావాల్సి ఉండగా గంట ఆలస్యంగా వస్తోంది. దీంతో ఆయా గ్రామాలకు వెళ్లే 30 మంది విద్యార్థులు బీర్నందిలోనే పడిగాపులు కాస్తున్నారు. దీంతో ఇంటికి వెళ్లేసరికి చీకటి అవుతుందని విద్యార్థులు.. అధికారులు స్పందించి బస్సు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బీర్నంది పాఠశాలలో కొలాంగూడ విద్యార్థులు

మొక్కలు నాటి సంరక్షించాలి



లోకేశ్వరం: మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు



మొక్క నాటుతున్న కుంటాల ఎంఈవో ముత్యం



దిలావర్‌పూర్‌లో మొక్కలు అందిస్తున్న అధికారి

లోకేశ్వరం: ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటాలని హెచ్‌ఎం రవీందర్ అన్నారు. గురువారం మండలంలోని గడ్‌చాంద జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి 60 మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు భూమేశ్, కోటేశ్వర్‌రావు, భూమన్న, శ్రీనివాస్‌రావు, రమేశ్‌గౌడ్, కార్యదర్శులు ఉన్నారు.

కుంటాల: ప్రతి ఇంటి ఆవరణలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మొక్క నాటించాలని ఎంఈవో ముత్యం సూచించారు. వన మహోత్సవంలో భాగంగా కుంటాల ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు చందనా, నాగాకాంత్, ధర్మాజి చందనే, రతన్ కుమార్, చిన్నారెడ్డి, సాహెబ్ రావు, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

దిలావర్‌పూర్: వనమహోత్సవంలో భాగంగా గురువారం మండలకేంద్రంలో ఎంపీవో గోవర్ధన్ ఇంటింటికీ మొక్కలు అందజేశారు. కార్యదర్శి చంద్రశేఖర్, ఎఫ్‌ఏ శ్రీనివాస్, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి



సింగాపూర్‌లో పరిశీలిస్తున్న ఎంపీవో

ఖానాపూర్: వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పారిశుద్ధ్య స మస్యలు తలెత్తకుండా పంచాయతీ అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రాజురా, సింగాపూర్, చందునాయక్ తండా గ్రామాల్లో పర్యటించి పారిశుద్ధ్య సమస్యలను తెలుసుకున్నారు. అంతకుముందు ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో రికార్డులను పరిశీలించారు. అనంతరం పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.

దోమల నివారణకు చర్యలు

నర్సాపూర్(జి): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండల కేంద్రంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాథోడ్ కైలాస్ తెలిపారు. గురువారం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్పత్రి, వసతి గృహాల్లో ఫాగింగ్ చేయించారు. వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.

ఇళ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న అధికారులు

ఖానాపూర్: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని అధికారులు.. మేస్త్రీలకు సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్ మండలాలకు చెందిన మేస్త్రీలు, గుత్తేదారులకు ఇందిరమ్మ ఇళ్లపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులు(స్క్వేర్ యార్డ్స్) కంటే తక్కువ 600 స్క్వేర్ యార్డ్స్ కంటే ఎక్కువ ఉండకూడదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రత్నాకర్‌రావు, ఆయా మండలాల హౌజింగ్ అధికారులు పాల్గొన్నారు.